# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 14 సెప్టెంబర్ 2024 తెలంగాణ ప్రాంతీయం




## ఫ్రైడే- డ్రైడే సమర్థవంతంగా అమలు చేయాలి

**వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను అంచనా వేయాలి**

**అంగన్వాడిల్లో పౌష్టికాహారం సమపాలలో అందాలి: కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 13(నినాదం న్యూస్)**
జిల్లాలో ఫ్రైడే- డ్రైడే సమర్థవంతంగా అమలు చేయాలని, వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను అంచనా వేయాలని, అంగన్వాడిల్లో పౌష్టికాహారం సమపాలలో అందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అక్కన్నపేట గ్రామంలో ఫ్రైడే- డ్రైడే కార్యక్రమాన్ని, అంగన్వాడి సెంటర్, వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను జిల్లా పాలనాధికారి పరిశీలించారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా మండలంలో కలెక్టర్ తనిఖీలు చేపట్టారు. తొలుత మండల అక్కన్నపేట గ్రామంలో పర్యటిస్తూ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓ వీధిలో తాగి పడేసిన ఖాళీ కొబ్బరిబోండాలను పరిశీలించి అనంతరం పలువురు ఇళ్లకు వెళ్లి నీటి తొటి తొట్టిలను పరిశీలించారు. నిల్వ నీటిని తీసేయాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ప్రతి శుక్రవారం మండలాల్లో, గ్రామ పంచాయతీల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. మురుగు కాల్వల శుభ్రత, కాల్వల చెత్తను ట్రాక్టర్ ద్వారా తొలగించుట, రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించుట, ఇంటి పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించుట, గ్రామాల్లోని ఇళ్లకు వెళ్లి నీటి తొట్టెలలోని నీటి నిల్వలను శుభ్ర పరచుట, ఆశాలతో ఇంటి సభ్యులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించుట, నీటి ట్యాంకులను శుభ్ర పరిచి వాటిలో ఆయిల్ బాల్స్ వేయించుట, నీటి ట్యాంకుల ట్యాపుల వద్ద పేరుకుపోయిన నాచును శుభ్ర పరచుట, ఊర్లలో ఫాగింగ్, బ్లీచింగ్ చేయించుట, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, తదితర విష జ్వరాలు ప్రబలకుండా నిరంతరం జాగ్రత్తగా ఉండేలా ఇళ్లను, ఇంటి పరిసరాలను శుభ్ర పరచుట, తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త వాహనాల్లో వేయుట, వంటి పనులను చేపట్టారన్నారు. అనంతరం వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని తాసిల్దార్ కి సూచించారు. అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సెంటర్లో టీచర్లు పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల్ని గుర్తించి, ప్రతి 15 రోజులకోసారి సరైన పద్ధతిలో బరువులు, ఎత్తు కొలతలను తీసి ఆన్లైన్లో సరైన విధంగా నమోదు చేయాలని, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సూపర్వైజర్ ల పర్యవేక్షణలో తల్లిదండ్రులకు చిన్నారుల స్థితిని తెలియజేయాలన్నారు. అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతి సెక్టార్ సమావేశంలో పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలపై ఆరా తీయాలని, వారి స్థితి వివరాల నివేదికను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజిని సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

**అల్వాల్, సెప్టెంబర్ 13(నినాదం న్యూస్)**
మల్కాజ్గిరి ప్రజలకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి దుండిగల్‌లో ఉన్న అరుంధతి హాస్పిటల్ వరకు ప్రవేశపెట్టిన ఉచిత అంబులెన్స్ సర్వీస్ ఉచిత వైద్య సేవలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్లు మేకల సునీత రామ యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు.

మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నికల సమయంలో మల్కాజ్గిరి ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. దుండిగల్‌లో ఉన్న అరుంధతి హాస్పిటల్కు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో మల్కాజిగిరి ప్రజలు అక్కడికి వెళ్లి ఉచితంగా వైద్య సేవలు చేయించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామన్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఆగస్టు 15వ తేదీ స్వతంత్ర దినోత్సవం రోజు మల్కాజిగిరి ప్రజల కోసం ఉచితంగా అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అందుకోసం మల్కాజ్గిరి ప్రజల కోసం వారంలో నాలుగు రోజులు మల్కాజ్గిరి నుండి అరుంధతి హాస్పిటల్‌కు వెళ్లడానికి అంబులెన్స్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రెండు రూట్లుగా రూట్ మ్యాప్‌ను వారు గురువారం విడుదల చేశారు. మల్కాజ్గిరి నుంచి అరుంధతి హాస్పిటల్‌కు అంబులెన్స్ వెళ్లే రూట్ మ్యాప్ వివరాలు ఇలా..

సోమవారం ఉదయం 8 గంటలకు



మల్కాజ్గిరి గాంధీ పార్క్ గాంధీ పార్క్, 8.15 కి మల్కాజ్గిరి ఎక్స్ రోడ్, 8:30 పోలీస్ స్టేషన్ రోడ్డు మీదుగా 8:30 కి ఎస్పీ నగర్ ,9 గంటలకి ఉప్పరిగూడ, 9.15 గంటలకు ఆర్టీసీ కాలనీ, 9:30 కి మౌలాలి కమాన్, 9. 45 కి సంతోషిమా నగర్ ,10 గంటలకు కాకతీయ నగర్, 10:15 పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వాయుపురి, 10.30 కి జీకే కాలనీ, 10:45 కి ఆర్కేపురం ఆశా ఆఫీసర్స్ కాలనీ, 11 గంటలకు భవాన్స్ కళాశాల, 11.15 నిమిషాలకు యాప్రాల్ బస్టాండ్, 11:30 కు కౌకూర్, 11 45 నిమిషాలకు బటన్ తుర్కపల్లి మీదుగా దుండిగల్ లో ఉన్న అరుంధతి హాస్పిటల్ కు రోగులను ఎక్కించుకొని తీసుకు వెళుతుందన్నారు సాధ్యమైనంత తొందరగా అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తిరిగి మళ్లీ ఎవరిని ఎక్కడ ఎక్కించుకున్న స్థానాల్లో వారిని అంబులెన్స్ దించుకుంటూ వెళ్తుందని తెలిపారు.

**2వ రూట్ మ్యాప్ వివరాలు**

మంగళవారం. శుక్రవాంం 8 గంటలకు సాయి నగర్ చౌరస్తాలోని షికారి మల్లయ్య గార్డెన్, 8.15 గంటలకు ఇందిరా నెహ్రూ నగర్, 8.30 గంటలకు దయానందనగర్, 8.45 గంటలకు ఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్, 9 గంటలకు కృపా కాంప్లెక్స్, 9:15 నిమిషాలకు వినాయక్ నగర్ ఎక్స్ రోడ్, 9:30 కు ఓల్డ్ పోలీస్ స్టేషన్ నేరేడ్మెట్, 9:45 నిమిషాలకు నేరేడ్మెట్ జీకే కాలనీ సికింద్రాబాద్ సెంట్రల్, 10 గంటలకు ఆర్కేపురం బ్రిడ్జి ఆశా ఆఫీసర్స్ కాలనీ, 10.15 గంటలకు అల్వాల్ ఎక్స్ రోడ్, 10.30 ఓల్డ్ ఆల్వాల్, 10.45 గంటలకు ఇందిరాగాంధీ విగ్రహం, 11 గంటలకు అంబేద్కర్ నగర్ మరియు శివనగర్ మీదుగా 11.10 నిమిషాలకు అరుంధతి హాస్పిటల్‌కి చేరుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని మల్కాజిగిరి సర్కిల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ , జీకే హనుమంతరావు, భాగ్యానందరావు, ఉపేందర్ రెడ్డి, తుపాకుల జనార్ధన్, సిద్ధి రాములు, శ్రీరాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

## రహదారి ప్రమాదాల నివారణ చర్యలు

**రాజేంద్రనగర్ ట్రాఫిక్ జోన్ ఏసిపి బాలాజీ**



**చేవెళ్ల,సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):**
రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనదని, అందుకు ప్రమాదాలు జరగకుండా నివారించే అవసరమయ్యే చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ జోన్ ఏసిపి బాలాజీ అన్నారు. శుక్రవారం చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం తో కలిసి నేషనల్ హైవే 163 రోడ్డు, చేవెళ్ల నుంచి షాద్నగర్ రోడ్డుపై యూటర్న్, మలుపుల, విలేజ్ గేట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ బోలాడ్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించి వేగా నియంత్రణ పాటించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని హెచ్చరించారు. వాహనాలకు ఇన్సూరెన్స్ కూడా తప్పనిసరి చేయించుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు కచ్చితంగా తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


## అన్నదానం కార్యక్రమంలో ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 నినాదం న్యూస్:**
జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఏఆర్ క్వాటర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం సందర్భంగా పోలీస్ సిబ్బంది, డీపీవో స్టాఫ్ అధికారులతో కలసి అన్నదాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్, ఏఓ జోతిర్మనీ, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ ఆశోక్, డీపీవో, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**కొల్చారం సెప్టెంబర్ 13(నినాదం న్యూస్)**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం నాడు బిఆర్ఎస్ నాయకులను వారి ఇంటి వద్ద ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో ఆగ్రహించిన బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్లో నిరసన తెలుపుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, ఉపాధ్యక్షుడు సంతోష్ రావు, జిల్లా నాయకులు ముత్యం సంతోష్ కుమార్, కొమ్ముల యాదగౌడ్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని, టిఆర్ఎస్ నాయకుడినేనని చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తూ పార్టీ తరపున ఆయనను మర్యాదపూర్వకంగా కలవడానికి బయలుదేరిన తమను అరెస్టు చేయించడం సరికాదన్నారు. ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలని, బిఆర్ఎస్ నాయకులు టార్గెట్ చేస్తూ దాడులు చేయడం మానుకోవాలి అన్నారు. రాష్ట్రంలో ఖమ్మంలో వరదలు, గ్రామాలలో వ్యాధులతో విచురిందిస్తుంటే, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి హైడ్రా పేరుతో హై డ్రామాలు చేస్తూ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. హైడ్రా పేరుతో వసూలు దందాకు తెరలేపిందన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలని చివరకు రోడ్డుమీదికి లాగుతుందన్నారు. ఇకనైనా అనవసర చర్యలు మానుకొని ప్రభుత్వం పై దృష్టి సారించాలన్నారు. ప్రజలు త్వరలోనే కాంగ్రెస్కు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా, యువత విభాగం అధ్యక్షుడు సంతోష్ రావు, నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, కొమ్ముల యాదా గౌడ్, చిట్యాల యాదయ్య, కరెంటు రాజా గౌడ్, పాందుర వెంకటేశం, చిన్నారం ప్రభాకర్, బాగా రెడ్డి, పోతంశెట్టిపల్లి గౌరీ శంకర్, తుక్కాపూర్ ఆంజనేయులు, చిన్న రాములు, లింగోల చెన్నయ్య, నాయిని సిద్ధిరాములు, సోమా నర్సింలు, గ్యాస్ కృష్ణ, సిద్ధిరామిరెడ్డి, ఎండుగుల కృష్ణ, సాజిద్ ఖాన్ పాల్గొన్నారు.



# రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం





**మల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):**
కొత్త ధారాజ్ పల్లి గ్రామంలో రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం రోజున గణపతి వద్ద కుంకుమ పూజా, అన్నదానం కార్యక్రమలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. టీపిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు గణపతిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గణపతిని సందర్శించిన సుజిత్ రావుని రెడ్డీస్ యూత్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సరోజన ఆది రెడ్డి, మాజీ సర్పంచ్ సరిత కమలాకర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, రెడ్డీస్ యూత్ సభ్యులు దినేష్, కిషోర్, శ్రీనివాస్, శేఖర్, నరేష్, వినోద్, రాంచందర్, జగదీష్, వెంకట్ రెడ్డి, సోమ రెడ్డి, మహేష్, స్వామి, మణి, అజయ్, మారుతి , నాగరాజ్, అనిరుధ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వినాయకుడికి ప్రత్యేక పూజలు

**అల్వాల్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):**
అల్వాల్ సర్కిల్ మచ్చ బోలారం గాంధీ విగ్రహం వెనుక శ్రీ మహా గణపతి దేవస్థానంలో వినాయక చవితి నవరాత్రులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. సందర్భంగా గణనాథుడికి ప్రతి రోజు ప్రత్యేక పూజలు ఆలయ ధర్మకర్త – మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మానవ హక్కుల పోషకుడు నరహరి రావు నిర్వహిస్తున్నారు. పూజలో భక్తులు అందరు కాలనీవాసులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ఆలయంలో ఎటువంటి పూజ, అభిషేకాలకు అయిన టిక్కెట్టు ఉండదు, భక్తులు



30 ఏళ్ల నుంచి ఉచ్చితంగా పూజలు చేసుకుంటున్నారు అని ఆలయ ధర్మకర్త తెలిపారు. ఈ దేవాలయం ప్రత్యేకం ఏంటి అంటే, 26 దేవుళ్ళు ఒక చోట ఉండటం ప్రత్యేకం, మనసుతో కోరుకునే కోరికలు తప్పక నేరవేరుతాయి అని ధర్మకర్త నరహరి తెలియచేశారు. మానవ హక్కుల చీఫ్ – డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్, సెక్రటరీ రితీష్ రాజ్, జాయింట్ సెక్రటరీ , గజానంద్ పాల్గొనారు.

# కమ్యూనిటీ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**అల్వాల్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):**
కమ్యూనిటీ వాలీబాల్ టోర్నమెంట్ పోలీస్ వారి సహకారంతో గోల్నాక ప్లే గ్రౌండ్లో నిర్వహించారు. ఈ వాలీబాల్ పోటీలను అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ ప్రారంభించారు. అనంతరం సిఐ రాహుల్ దేవ్ మాట్లాడుతూ ఇటు పోలీసులకు అటు ఇతర కమ్యూనిటీ వారికి స్నేహపూర్వక బంధం ఏర్పడే విధంగా ఈ టోర్నమెంట్ ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. ఆటల వలన దేహదారుఢ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందని ఉన్నత శిఖరాలకు ఎంతో దోహదం చేస్తుందని సిఐ తెలిపారు. ఈ పోటీల్లో పోలీస్ స్టేషన్ టీం, నగర్ లోతుకుంట, గోల్నాక యూత్ క్లబ్ ,బాయ్స్ హై స్కూల్ ఓల్డ్ ఆల్వాల్, వైష్ణవి మాత టెంపుల్ టీం, కంటోన్మెంట్ అంబేద్కర్ నగర్ వంటి టీములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్, ఎస్సై శంకర్ గౌడ్, ఎస్సై అంబిక, శ్రీనివాస వర్మ, చందిల్, మోహన్ దాస్ క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# మహిళలకు ఏదైనా సాధించే శక్తి ఉంది

**- డిసి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)**
మహిళలకు ఏదైనా సాధించే శక్తి ఉందని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు అల్వాల్ జిహెచ్ఎంసి సహకారంతో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ను డిసి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. నిర్వాహకులు ఉమాదేవి లక్ష్మి మంజుల దేవి మహిళా సంఘం మహిళలు ఏదైనా సాధించే శక్తి మహిళకు ఉంటుందని వారి స్వయం శక్తిపై భారం వేసి ముందుకు సాగాలని ఆయన పిలుపు ఇచ్చారు. అందరి మన్ననలను పొంది వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ మదన్మోహన్, ఏఎంసి నరసింహారెడ్డి, సూపరిడెంట్ స్వామి ,నారాయణ, సి ఓ ఎస్ లు ప్రవీణ్ ,సురేష్, స్వరూప, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# సీతారామ్ ఏచూరికి నివాళి

**- సిపిఐ (ఎం) జోన్ సెక్రెటరీ సి. శోభన్**



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 13 చందానగర్ (నినాదం న్యూస్) ప్రతినిధి**
సిపిఐ (ఎం) శేర్లింగంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) శేర్లింగంపల్లి జోన్ సెక్రెటరీ సి. శోభన్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తమను తీవ్రంగా కలిచి వేసిందని, ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి వరకుప్రజల తరుపున నిలబడి ఉద్యమాలు చేశాడని, ఎన్ని కష్టాలు వచ్చినా ఎర్రజెండాను వీడకుండా చివరి కంటూ నిలబడిన గొప్ప త్యాగమూర్తి అని, పార్లమెంట్లో ప్రజా సమస్యలు లేవ నెత్తి ప్రజా వాణి వినిపించిన మహా నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జోన్ కమిటీ సభ్యులు వి, మాణిక్యం, కె కృష్ణ, మధుసూదన్ రావు, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు పి.అమృత్ గౌడ్, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్ ప్రణయ్, ప్రజా సంఘాల నాయకులు గరికపాటి రవి, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేఎం ప్రతాప్ ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ నందానగర్, విజయనగర్ కాలనీలో, సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండపం వద్ద నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ రియాజ్,మల్లం శ్రీనివాస్ గౌడ్,బాలు నేత,మురళీకృష్ణ, బాబు మియా, జలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి వేడుకల్లో కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ సూరారం కాలనీ 60 గజాల వాసులు ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించటం స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. 129 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, కరణ్ ,రాజు చరీ, రమ్య, గుణశేఖర్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మైనారిటీ యువతకు నైపుణ్య అభివృద్ధి కోర్సుల్లో శిక్షణ

**- జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి హనుమంతరావు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 నినాదం న్యూస్:**
తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ మైనారిటీ యువత కోసం నైపుణ్య అభివృద్ధి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటి, విద్య ఆరోగ్యం, అకౌంటింగ్ హౌసింగ్, పశువుల పెంపకం, డైరీ వెటర్నరీ మొదలైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనిన్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఫ్యాషన్ డిజైనింగ్ (టైలరింగ్), అడ్వాన్స్ బ్యూటిఫికేషన్, హార్టికల్చర్, టూరిజం హాస్పిటాలిటీ, ఎయిర్ హోస్టెస్ క్యాబిన్ క్రూ, మొదలైనవి. లైట్, హెవీ మోటార్ డ్రైవింగ్, ఎలక్ట్రీషియన్, ఫైర్ సేఫ్టీ, స్వయం ఉపాధి, స్మార్ట్ఫోన్, హ్యాండ్సెట్ రిపేరింగ్, (సాఫ్ట్వేర్, హార్డ్వేర్) అడ్వాన్స్డ్ మెకనైజ్డ్ ఫర్నిచర్, మ్యానుఫ్యాక్చరింగ్, (ప్యాకేజింగ్ ఇండస్ట్రీ) మొదలైన వాటిలో శిక్షణ ఇచ్చేందుకు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ , టాస్క్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ , స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ సంస్థలకు ఆయన సూచించారు. శిక్షణ సంస్థలు పైన పేర్కొన్న పత్రాలు, ప్రాజెక్ట్ రిపోర్టుతో పాటు హార్డ్ కాపీలు వైస్ ఛాన్సలర్ మేనేజింగ్ డైరెక్టర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లో అక్టోబర్ 4 లోపు హైదరాబాద్ ఆఫీస్ 5వ అంతస్తులోని హజ్ హౌస్ నాంపల్లిలో దరఖాస్తులను సమర్పించాల్సిందిగా ఆయన తెలిపారు.

# వినాయకుని ఆశీస్సులు చల్లగా ఉండాలి

**- పూజలు నిర్వహించిన, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్**

**చేవెళ్ళ సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):**
శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల నియోజక వర్గం షాబాద్ మండలం కేంద్రంలోని బీసీ కాలనీ, జై భీమ్ కాలనీలో ఏర్పాటుచేసిన శ్రీ సిద్ధి వినాయక మండపాలలో నిర్వ హించిన పూజా కార్యక్రమంలో, చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు వినాయకుని దర్శించుకుని ప్రయాణ ప్రగతిక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే గణపతి విజ్ఞానపతి ఆయన ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖ సంతో షాలతో చల్లంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు ,శబాద్ మాజీ సర్పంచ్ , వర్కింగ్ ప్రెసిడెంట్లు, చైర్మన్లు గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలి

**కళాశాల ముందు నుంచి రోడ్డు వేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.**

**పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే. రాజేష్.**




**చేవెళ్ల, సెప్టెంబర్ 13 :** చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి కేటాయించిన ఐదు ఎకరాల భూమిని కలుపుకొని చుట్టూ ప్రహరీ గోడని నిర్మించాలని పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన పిడిఎస్ యు నాయకులు కళాశాల చుట్టు కాంపౌండ్ వాల్ నిర్మించాలేదని ప్రిన్సిపల్ ని అడగగా కళాశాల ముందు నుంచి రోడ్డు వదలాలని కొంతమంది వ్యక్తులు కాంపౌండ్ వాల్ నిర్మించకుండా అడ్డుపడుతు న్నారని అన్నారు. కళాశాల ముందు నుంచి రోడ్డు వదిలితే విద్యార్థులు కళాశాల నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు కానీ, బయటకు వెళ్లినప్పుడు గాని , ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పోకిరీలు ఇష్టం వచ్చే విధంగా వాహనాలు నడిపితే ఆ సమయంలో కూడా విద్యార్థులు బయటకు వెళితే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంది కాబట్టి అక్కడ రోడ్డును వేయకుండా కళాశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని పిడిఎస్ యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పిడిఎస్ యు నాయకులు కొజ్జంకి జైపాల్, న్యాలట అశోక్, బొజ్జి శ్రీకాంత్, పంబలి ప్రభాస్, చక్రి, మహేష్ తదితరులు ఉన్నారు.

# వినాయక నవరాత్రి వేడుకల్లో ప్రత్యేక పూజలు .. నిర్వహించిన కొలను హనుమంతరెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ లోని అపురూప కాలనీ లో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, నాగి రెడ్డి, జగదీష్, బాలాజీ, కరణ్ , రాజు చరీ, చంద్రశేఖర్, రాజశేఖర్, ఎం ఎన్ ఆర్ గౌడ్, తులసి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# “క్యాపిటల్ విద్యా సంస్థల చైర్మన్ దాయక సత్యనారాయణకు ఓయూ డాక్టరేట్

**ప్రశంసలు అందజేసిన పలువురు విద్యావేత్తలు సామాజిక కార్యకర్తలు.**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)** హైదరాబాద్ కు చెందిన క్యాపిటల్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ దాయక సత్యనారాయణ కు ప్రతిస్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. దాయక సత్యనారాయణ యూజీసీ జె. ఆర్ఎఫ్ లో అర్హత సాధించడం ద్వారా ఉస్మానియా యూనివర్శిటీలో పీహెచ్ డీ లో ప్రవేశం పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ పర్య వేక్షణలో “చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక తోడ్పాటు అందించటంలో తెలంగాణ రాష్ట్ర ఆర్ధిక సంస్థ యొక్క పనితీరు “అనే అంశంపై సత్యనారాయణ సమర్పించిన పరిశోధ నాత్మక (గంథానికి డాక్టరేట్ లభించినట్లు పేర్కొన్నారు. ఈ పీహెచ్ డీ పట్టా పొందడానికి ముందు ఉస్మానియా. యూనివర్శిటీ క్యాంపస్ నుండి ఎం.కాం, ఎల్ ఎల్ బీ, ఎల్ ఎల్ ఎమ్, ఎంబిఏ, ఎం.ఫిల్ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసినట్లు దయాక్ సత్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు.



**సత్యనారాయణ కుటుంబ నేపథ్యం.....**

తన తల్లిదండ్రులు జయలక్ష్మి, కృష్ణయ్య లు చేనేత, మధ్య తరగతికి చెందిన వ్యవసాయ కుటుంబీకులు. స్వస్థలం నారాయణ పురం ((గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ((ప్రస్తుతం తెలగవరం ((గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మ జిల్లాలో నివాసం ఉంటున్నారు.
విద్యాభ్యాసం..
మొదటి నుండి తరగతిలో ప్రథమ స్థానంలో వుండే దాయ క సత్వ నారాయణ 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు నారాయణ పురం గ్రామంలో, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు బి. గంగారంలో చదివారు. ఇంటర్, డిగ్రీ సత్తుపల్లి పట్టణంలో పూర్తి చేసినారు. ఇంటర్ లో మండల టాపర్ గా నిలిచి, బీ.కాం. లో జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అత్యధిక మార్కులు సాధించి బంగారు పతకం అందుకున్నారు.
డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ కామర్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్, డీన్ డి. చెన్నప్ప, చైర్ పర్సెన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్, ప్రొఫెసర్ నవీన్ రెడ్డి, ప్రొఫెసర్ జె.రవి తదితరులు దాయక సత్యనారాయణను అభినందించారు.

**సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపిన విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు......**

క్యాపిటల్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు చైర్మన్ తాయక సత్యనారాయణకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టర్ హెచ్ డి పొందడంతో పలువురు విద్యావేత్తలు సామాజిక కార్యకర్తలు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. క్యాపిటల్ విద్యాసంస్థలకు చెందిన పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, మిత్రులు, కుటుంబ సభ్యులు సత్య నారాయణ కు పీహెచ్ డీ పట్టా సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

**డాక్టర్ పొందిన నాయక సత్యనారాయణ మాట్లాడుతూ...**

తన ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు, సహ విద్యార్థులు, మిత్రులు, తోటి ఉద్యోగులు, అధ్యాపకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పీహెచ్ డీ పూర్తి చేయడంలో తన సహధర్మచారిని క్యాపిటల్ విద్యా సంస్థల డైరెక్టర్ దాయక హేమలత ప్రోత్సాహం గొప్పదని కొనియాడారు.డాక్టరేట్ పొందుటకు నేర్చుకున్న జ్ఞానాన్ని క్యాపిటల్ విద్యాసంస్థలలో చేరిన మరింత మంది విద్యార్థులకు పంచి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దుటకు శాయశక్తుల కృషి చేస్తానని సత్యనారాయణ వివరించారు. తాను డాక్టరేట్ పొందడంతో సమాజంలో మరెంతో మందికి ప్రేరణ కల్పిస్తుందనే గాయక సత్యనారాయణ అనుభవ పూర్వకమైన మాటలు విద్యార్థినీ విద్యార్థులందకీ ఎంతో స్పూర్తి ‘దాయకంగా ఉంటాయని పలువురు విద్యాభిమాను లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి కార్యకర్త సాయుధ పోరాట స్పూర్తితో పనిచేయాలి




**చింతపల్లి ,సెప్టెంబర్ 13 ( నినాదం న్యూస్)** ప్రతి కార్యకర్త సాయిధ పోరాట స్పూర్తితో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరి రావు అన్నారు.మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఎం. సత్యం అధ్యక్షతన శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న గ్రామ గ్రామాన పార్టీ అరవీరుల స్థూపాలను పార్టీ తోరణాలతో, దండలతో ,అలంకరించి తెలంగాణ పోరాట వీరులను స్మరించుకుని నివాళులు అర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఉజ్జిని యుగంధర్ రావు, పార్టీ కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జని అంజల్ రావు, కార్యవర్గ సభ్యులు వి. బుచ్చయ్య ,ఎం. శేఖర్ చారి, కె వెంకటయ్య, కే. వీరయ్య, కౌన్సిల్ సభ్యులు వి. నరసింహ, ఎం. నరసింహ, వై శ్రీశైలం, జితేందర్, యాదయ్య, చారి,వి. పెద్దయ్య, ఎల్లయ్య ,ఎం. వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లి మొగుల చెరువు కట్టకు గండి.

**చొరవ తీసుకొని గండి పూడిపించిన మాజీ గజినీ వెంకట్ గౌడ్.**





**కొల్చారం సెప్టెంబర్ 13( నినాదం న్యూస్):** కొల్చారం .మండల పరిధిలోని భారీ వర్షాలు కురవడంతో అప్పాజీపల్లి .మొగుళ్ళ చెర్వు కట్టకు గండిపడడంతో కట్టకింద పొలాల్లో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ దృష్టికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పహాద్ చెప్పడంతో మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ . గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పహాద్ పాషా. స్పందించి గండి పడిన కట్టకు ట్రాక్టర్లతో మొరం పోసి గండి పూడిప్పి వేశారు. పూడ్చడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ గారికి ఫహాద్ పాషా.గారికి ధన్యవాదాలు తెలిపారు. మట్టి పోయడానికి సహకరించిన ట్రాక్టర్స్ ఓనర్ పహాద్ పాషా, శ్రీకాంత్ గౌడ్, పంచాయతీ సెక్రటరీ, పణింద్ర, కార్యక్రమంలో కొరంపల్లి వెంకటేశం, చింతల కిష్టయ్య పాల్గొనడం జరిగింది

# గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితా



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలములోని అన్ని గ్రామ పంచాయతీలలో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను గ్రామ పంచాయతీ నోటీసు బోర్డు పై ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీఓ వీరేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే నేటినుంచి ఈనెల 21 వరకు లిఖిత పూర్వకంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా ఈనెల 19న ఉదయం 11:00 గంటలకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, నాయకులతో ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న సమావేశానికి ఆయా పార్టీ నాయకులు హాజరుకావాలని కోరారు.

# బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):** శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య తలెత్తిన వివాదంతో బి ఆర్ ఎస్ అధిష్టానం నిరసనలకు పిలుపునివ్వడం తో శుక్రవారం మండలంలోని బి.ఆర్.ఎస్ నాయకులను, పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భం గా బి.ఆర్.ఎస్ నాయకులు కండె సుధాకర్ మాట్లాడుతూ అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లో పెట్టడం అప్రజాస్వామ్యమని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హక్కులను హరిస్తుందని మండిపడ్డారు. రాజ్యాం గబద్ధంగా ప్రశ్నిస్తున్న మా నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ ఉపసర్పంచ్ నల్లగొని రాజు, కాల్వ సంపత్, గిన్నారపు కుమార స్వామి, మంచాల శ్రీనివాస్, వేముల రమేష్, గుర్రపు తిరుపతి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**చింతపల్లి, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)** పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి వెళ్లిన బిఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను నిరసిస్తూ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న మండల బిఆర్ఎస్ నాయకులను స్థానిక ఎస్సై బీమనమోని యాదయ్య గురువారం రాత్రి ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మండల నాయకులు వందనపు ఆంజనేయులు, మైనార్టీ నాయకులు ఎండి . ఖాలేద్, ఉప్పల యాదయ్య, దాచేపల్లి మధు, ఎర్ర వెంకటయ్య, గునుకుల రమేష్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీలో పోషణ అభినయ్ కార్యక్రమం



**కాటారం, సెప్టెంబర్ 13 నినాదం న్యూస్ ):** అంగన్వాడీల కేంద్రంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని గుంద్రాత్ పల్లి అంగన్వాడి టీచర్లు వేము నూరి వెంకటలక్ష్మి, రాజలక్ష్మి అన్నారు. శుక్రవారం సిడిపిఓ రాధిక , సూపర్వైజర్ వీణ ఆదేశాల మేరకు గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, మూడు నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శోభన్, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, విఓ లు విజయ, సంధ్య, ఆశ కార్యకర్త విజయ తదితరులు పాల్గొన్నారు.

## 18న ఎసీఎఫ్ఎ క్రీడా పోటీలు.



**కాటారం, సెప్టెంబర్ 13 నినాదం న్యూస్ ) :** కాటారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ఈనెల 18న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎసీఎఫ్ఎ) క్రీడలు నిర్వహిస్తున్న ట్లు కాటారం మండల విద్యాధికారి దేవా నాయక్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆండర్-14, అండర్-17 బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలలో పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ స్టడీ ధృవీకరణ పత్రాలతో 18వ తేదీ ఉదయం 9గంటల లోగా మండల కన్వీనర్ వీడి విజయలక్ష్మిని సంప్రదించాల న్నారు. అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ పిఈటి యం. శ్రీనివాస్, వీడి మహేందర్, కోచ్ వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయు లు వీరన్న, శ్రీధర్, సరిత, గౌతమి, రాజేశ్వరిలకు రిపోర్ట్ చేయాలని తెలిపారు.

## మండపం వద్ద అన్నప్రసాద వితరణ

**- ఏర్పాటుచేసిన అత్తిలి జగన్నాథ్ రెడ్డి.. పాల్గొన్న పలువురు ప్రముఖులు**





**చేవెళ్ల సెప్టెంబర్ 13( నినాదం న్యూస్):** చేవెళ్ల మండల కేంద్రంలోని మారుతి నగర్ కాలనీలో గణపయ్య మండపం వద్ద శుక్రవారం చేవెళ్ల వాస్తవ్యులు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా నిర్వాహకులతో కలిసి లంబుదరుడికి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక ప్రముఖులతో కలిసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, నాయకులు మద్దెల జంగయ్య, పలు పార్టీల నాయకులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్గుట్ట ఆంజనేయస్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

**చేవెళ్ళ సెప్టెంబర్ 13( నినాదం న్యూస్)**:: చేవెళ్ల మండలం పల్గుట్ట గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కమిటీని నూతనంగా ఆరుగురు సభ్యులతో కమిటీని ఎన్నుకోన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ గా గంగిడి బుచ్చి రెడ్డి,కమిటీ సభ్యులుగా మల్గారి కృష్ణారెడ్డి, బుయ్యని జంగయ్య గౌడ్,పామేన(పావని) జంగయ్య, మల్గారి నరసింహారెడ్డి,మదుపతి శివుడులను ధర్మకర్తలుగా నియమించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, కమిటీ సభ్యులచే ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన చైర్మన్, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండు యాదవ్, మండల కార్యదర్శి రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు, గ్రామ పెద్దలు దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి ,బోజిరెడ్డి ,రవీందర్ రెడ్డి ,బుచ్చిరెడ్డి ,శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, సుభాష్ రెడ్డి, మల్లారెడ్డి, జంగారెడ్డి, ప్రతాప్ రెడ్డి, జంగారెడ్డి, శివ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,బాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పవనపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

కొల్చారం సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్): మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో పవనపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండలి సభ్యులు కుమ్మరి శేఖర్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు మాట్లాడుతూ పవనపుత్ర గణేష్ మంటపం ఏర్పాటు చేసిన నాటి నుండి ప్రతి ఏటా ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, యథావిధిగా యీయేడు వినాయక చవితి సందర్భంగా శుక్రవారం సాయంత్రం మండపం వద్ద అన్నదాన



కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా విగ్రహ దాత వడ్డే రాజు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా గత నాలుగు పర్యాయాలుగా క్రమం తప్పకుండా మొక్కుబడిగా తమకు వినాయక విగ్రహం దానం చేస్తున్న వడ్డే రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు రమణ బోయిన సిద్ధిరాములు, వడ్డే రాజు, కుమ్మరి రాజు, కుమ్మరి శేఖర్, కుమ్మరి ప్రవీణ్, దొంకెన అనిల్, దొంకెన నరసింహులు ,గొల్ల దుర్గాప్రసాద్ ,ఎండుగులా కిషోర్, కుమ్మరి నాగరాజు, ప్రసాద్, సురేష్ ,అంకం ఎల్లేష్, జట్టబోయిన నాగరాజు ,వై శ్రీశైలం, బోరంపేట్ బాలకృష్ణ, నెలవారి రాజు ,వడ్డే కుమారు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తే,
## ఉద్యమ పోరాటాన్ని చూస్తారు

**-తీవ్రంగా ఖండించిన మండల అధ్యక్షులు పెద్దొళ్ల ప్రభాకర్.**

**చేవెళ్ళ సెప్టెంబర్13( నినాదం న్యూస్ ):** బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేస్తే, పూర్వ తెలంగాణ ఉద్యమకారులను చూస్తారని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ళా ప్రభాకర్ మండిపడ్డారు. బిఎస్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపుడి గాంధీ ఇంటి వద్ద బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఏర్పాటుకు పిలుపినిచ్చిన నేపద్యంలో చేవెళ్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుని స్థానిక నాయకులను చేవెళ్ళ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ళ మండల అధ్యక్షులు పెద్దోల్ల ప్రభాకర్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా కండిస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి నియంత పాలనతో అరెస్టులు చేసి బిఆర్ఎస్ నాయకులను నిలువరించలేరన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే తెలంగాణ ఉద్యమ పోరాట సమయంలో చుసిన బారాస ఉద్యమ పోరాట కార్యకర్తల ఉగ్రరూపం చూస్తారని రేవంత్ రెడ్డి సర్కార్ ను హెచ్చరించారు. అరెస్తులతో నియంత్రుత్వ పాలన చేస్తే పూర్వ తెలంగాణ పోరాటాన్ని చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ ఎంపీపీ మంగలి బాలరాజ్ మాజీ వైస్ ఎంపీపీ కర్నే శివ ప్రసాద్ అల్లావాడ మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మైనారిటీ నాయకులు అబ్దుల్ ఘనీ, యువ నాయకులు తోట శేఖర్, మండల కార్యదర్శి రామ్ ప్రసాద్, పామెన మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిములు, డైరెక్టర్ వెంకటేష్, సీనియర్ నాయకులు దండు సత్తి, ఎల్లయ్య, మల్లేష్, ప్రేమ్, రవీందర్ ఉన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**అన్ని గ్రామ పంచాయతీల్లో అందుబాటులో.. 28న ఫైనల్ లిస్ట్ ప్రకటన**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 13 (నినాదం): గ్రామ పంచాయతీ ఎన్నికల హడావుడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం పంచాయతీల వారిగా ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశారు. జయశంకర్



భూపాలపల్లి, ములుగు జిల్లాలోని ఆయా మండలాల్లో గ్రామ పంచాయతీలు, ఎంపీడీవో కార్యాలయాలు, కలెక్టరేట్లలో జాబితాలను ప్రదర్శించారు. నేటి నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు వెల్లడిం చారు. 26వ తేదీన వాటిని పరిష్కరించనున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాల సవరణపై ఈనెల 18 తేదీన జిల్లాస్థాయిలో, 19 తేదీన మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటుచేసి వారి సూచనలు, సలహాలు తీసుకోనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటిం చింది. అనంతరం 28వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు. గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శులు తుది జాబితాను ప్రదర్శించారు.

## గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**చౌటుప్పల్ సెప్టెంబర్ 13(నినాదం న్యూస్)** చౌటుప్పల్, సెప్టెంబరు 13:(నినాదం న్యూస్ )గోవులను అక్రమంగా రవాణా చేస్తున్న డీసీఎం వాహనంను పట్టుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. విజయనగరం నుండి హైదరాబాద్‌కు ఎద్దులు, ఆవులను అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు పంతంగి చెక్‌పోస్టు వద్ద డిసిఎం వాహనం తనిఖీ చేసి పట్టుకున్నారు. వాహన డ్రైవర్ ఆకిల్ , సిగడ రమణలనూ కేసు నమోదు చేసి, ధర్యాప్తు చేస్తున్నారు.



# ప్రజా పాలన ముసుగులో రేవంత్ నియంత పాలన

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ధల్లీ మాధవరెడ్డి**

**చౌటుప్పల్, సెప్టెంబరు 13(నినాదం న్యూస్ )**ప్రజా పాలన ముసుగులో రేవంత్ నియంత పాలన చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ధల్లీ మాధవరెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మాజీ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు , బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై నాయకులపై పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నేతలంటే ముఖ్యమంత్రి వెన్నులో ఎందుకంత వణుకు..! దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను వదిలి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమ విధానాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని. నిర్బంధాలు అరెస్టులు ఆంక్షలు బీఆర్ఎస్ పార్టీకి



కొత్తకాదని అరెస్టులకు బెదిరేది లేదన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని సమస్యలు అడిగిన వారిని బెదిరించడం ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం ఇది కాంగ్రెస్ పార్టీకి చెల్లుబాటు అవుతుందని అన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి...

## తాండూరు సిఐ కుమారస్వామి...



బెల్లంపల్లి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) ఈనెల15,16న గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తాండూరు సిఐ కుమారస్వామి కోరారు.నిమజ్జన శోభాయాత్ర దృష్టిలో ఉంచుకొని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ల ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్,తాండూరు సిఐ తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,మత పెద్దలతో తాండూరు ఎస్సై ఆధ్వర్యంలో శుక్రవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు భక్తులు గణేష్ నవరాత్రి వేడుకలను ఎంతో సంతోషంగా జరుపుకున్నారని,అదే తరహాలో ఆది,సోమవారాల్లో నిర్వహించే గణేష్ శోభాయాత్రను సైతం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు.ట్రాక్టర్ డ్రైవర్ లు మద్యం సేవించి వాహనాలను నడపరాదని,శోభాయాత్రలో ఒకదాని తర్వాత ఒకటి నెమ్మదిగా చూసుకుంటు జాగ్రత్తగా నడపాలన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు రహదారులను బ్లాక్ చేయకుండా వరుస క్రమంలో వెళ్లాలని అలాగే వీధులలో ఉన్న విద్యుత్తు వైర్లను చూసుకుంటు ముందుకు సాగాలన్నారు.శోభాయాత్ర సందర్భంగా డిజెలు పూర్తిగా నిషేధమని సాంప్రదాయ,సాంస్కృతిక నృత్యాలతో భజన సంకీర్తనలతో ముందుకు సాగాలని ఎక్కడైనా డీజె పెట్టినట్లు సమాచారం అందితే ఆ యజమానిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.నిమజ్జన కార్యక్రమం లో భాగంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనరాదని తెలిపారు.పోలీసుల నిబంధనలు పాటిస్తు ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుత పద్ధతిలో నిమజ్జన కార్యక్రమం పూర్తి అయ్యేలా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అసాంఘిక శక్తులు ఎక్కడైనా అల్లర్లు సృష్టించేందుకు పాల్పడితే సమాచారం తక్షణమే స్థానిక పోలీసులకు,డయల్ 100 కి,8712656575 తెలియజేయాలని కోరారు.అనంతరం నిమజ్జన శోభయాత్ర సందర్భంగా తాండూరు పెద్ద చెరువును సందర్శించి అక్కడి ఏర్పాట్లను సిఐ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్,రెవెన్యు ఇన్ స్పెక్టర్ అంజన్ కుమార్,విద్యుత్ శాఖ ఎఈ ప్రభాకర్,హిందు ఉత్సవ కమిటీ సభ్యులు,వివిధ పార్టీల నేతలు,గణేష్ మండపాల నిర్వాహకులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటల పోటీలలో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** అత్యుత్తమ ప్రతిభ కనబరచిన మహత్మ జ్యోతి రావు పూలే వెనుకబడిన గురుకుల పాఠశాల (బాలుర) వీణవంక లోకేటెడ్ హుజురాబాద్ విద్యార్థులు. అండర్-17, అండర్-14 విభాగంలో మండల స్థాయి ఆటల పోటీలో 8 బంగారు పతకాలు సాధించారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ ,100 మీటర్ల, పరుగులో షార్ట్ పుట్ విభాగం లో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రిన్సిపల్ ఎం సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు చదువులలో కూడా ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు. వీరిని ఇంతటి ఘన విజయం సాధించడానికి తోడ్పాటు అందించిన పి ఈ టి భరత్ కుమార్ ని పాఠశాల సిబ్బంది అభినందించారు.



# వైద్యులపై దాడి హేయమైన చర్యలు.

## పెద్దపల్లిలో డాక్టర్ పై జరిగిన దాడిని ఖండించిన ఐఎంఏ.

జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) : పెద్దపల్లి పట్టణంలో డాక్టర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్ ఖండించారు. శుక్రవారం జమ్మికుంటలో వారు మీడియాతో మాట్లాడుతూ, వైద్యో నారాయణ హరి అని పెద్దలు అన్నారని అంటే వైద్యుడు భగవంతుడి తో సమానం అని వారు అన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి రోగుల ప్రాణాలను కాపాడే డాక్టర్లపై తరచూ జరుగుతున్న దాడులు దారుణమని వారు అభిప్రాయపడ్డారు. తమను నమ్ముకుని వచ్చే రోగులకు డాక్టర్లు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని చూస్తారని అంతేతప్ప ప్రాణాలను తీసే సంస్కృతి డాక్టర్ల ది కాదని వారు అన్నారు. హాస్పటల్ కు వచ్చే రోగులు వివిధ కారణాలతో వారు మరణిస్తే ఆ తప్పిదాన్ని డాక్టర్లపై వేసి దాడులు చేయడం హేయమైన చర్యా అని వారు పేర్కొన్నారు. గతంలో కూడా చాలా చోట్ల వైద్యులపై దాడులు జరిగాయని ఈ సంస్కృతి మంచిది కాదని ఇవి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో హాస్పిటల్కు వచ్చే రోగులకు వైద్యులు ఏ విధంగా వైద్య సహాయం అందిస్తారు ప్రజలు గమనించాలని వారు అన్నారు . ఇలా దాడులు చేయడం చట్ట వ్యతిరేకమని ఇలాంటి ఘటనలు పునరావృత మైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వారు తెలిపారు.




# భారత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు...

**బెల్లంపల్లి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీ లోని నవ భారత్ గణేష్ మండలి సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,పట్టణ వన్ టౌన్ సిఐ దేవయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంతెన మల్లేష్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేవసాని ఆనంద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భీమనాదుల సమ్మయ్య,గైన మల్లేష్,దుగుట శంకర్,మంతెన శ్రీనివాస్,కత్తి శ్రీనివాస్,మంతెన దాము,దాసరపు రమేష్,రేవెల్లి రాజలింగు,మంతెన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)** చంద్రన్న కుంట యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నవితరణ కార్యక్రమం కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుడు ప్రజలందరికి సుఖశాంతులు కలిగించాలని అన్నారు. గత 9 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా అన్న వితరణ కార్యక్రమం కూడా నిర్వహిస్తునామని అన్నారు. శుక్రవారం నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమానికి 600 మందికి పైగా వచ్చారన్నారు. గణపతి హెూమం, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా వారు దాతలకు, వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల సందీప్, తాటిశెట్టి హనుమంతు, జంపాల మహేష్, దుగ్యాల నరేష్, కక్కిరేణి నాగేందర్, సారగండ్ల సంతు,సారగండ్ల చందు, బత్తుల సాయి, మాచర్ల ఉపేందర్,రాఖీ, రేవంత్ కలకోటి సాయి, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నెలవారి అద్దె ప్రాతపదికన

# దుకాణాల కేటాయింపు

**జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు సి.హెచ్.దుర్గాప్రసాద్**

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) :** షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ సంబంధించి జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల 5 దుకాణాలను నెలవారి అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు షెడ్యూల్డ్ కులముల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు సి. హెచ్.దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల వయసు 21-50 సంవత్సరాల మధ్య ఉండాలని, సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలకు మించి ఉండకూడదని, కనీస విద్యార్హత 5వ తరగతి చదువుకుని ఉండాలని తెలిపారు. దరఖాస్తు ఫారంను కార్యాలయ పని వేళలలో ఉచితంగా పొందవచ్చని, కోటపల్లి మండలానికి చెందిన నిరుద్యోగ అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-3 బ్లాక్, మొదటి అంతస్తులోని జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. కోటపల్లి మండలానికి చెందిన షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు..

**బీసీల సంక్షేమమే కృష్ణయ్య లక్ష్యం.**

**బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జి ఇంగిలే రామారావు).**



**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)** జమ్మికుంట పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి 50 సంవత్సరాలుగా ఉద్యమమే ఊపిరిగా పోరాటాలు చేస్తూ బీసీల కోసం సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ కోసం నిత్యం బీసీల అభివృద్ధికి పోరాడే ఉద్యమ సూర్యుడు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య 70 వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్యమ సూర్యుడు బీసీ ల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి అని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి సలీం పాషా ,కుమార్ ,సునీల్ ,యుగేందర్ ఇతరులు పాల్గొన్నారు.

## మంగెలలో కుంకుమ పూజ



**జగిత్యాల, సెప్టెంబర్ 13 ( నినాదం న్యూస్):** మంగేళ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలోని గోల్డెన్ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శు క్రవారం 7వ రోజు బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడి ప్రధాన ఆచార్యులు శ్రీ సంతోషాచార్యులు దళిత కుటుంబాల మాతల చేత కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో మాతలు, బీజేపీ యువ నాయకులు నారపాక అశోక్ – దివ్య దంపతులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం సభ్యులు నారపాక శంకరయ్య, నారపాక లక్మన్, మోతే సుధాకర్, పడిగేల నవీన్, దాసరి విష్ణు, నారపాక రాజు, పడిగేలా మల్లేష్, నారపాక సతీష్, పడిగెల రాజేందర్, రమేష్, చందాల మల్లేష్, రేగుంట శ్రీనివాస్, మోతే విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోళ్ల వాగు ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్



**జగిత్యాల, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా బీర్పుర్ మండలంలో 136.81 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రోళ్ళవాగు ప్రాజెక్ట్ ను శు క్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సందర్శించారు. బీర్ పూర్ మండలంలో రోళ్ళవాగు ప్రాజెక్టు నిర్మాణ పనులను జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాజెక్టు వివరాలను, నిర్మాణ పనులను మరియు ప్రాజెక్ట్ సామార్థ్యత ను 0.250 టి ఎమ్ సి నుండి 0.949 టి ఎమ్ సి పెంచడం వలన మునుగు అటవీ భూములకు బదులుగా ఇచ్చే ప్రభుత్వ భూముల గురించి, అటవీ అనుమతుల ప్రక్రియ గురించి నీటి పారుదల శాఖ, అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ప్రాజెక్ట్ పూర్తి కావడానికి కావలసిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, నీటిపారుదల శాఖ డీఇఇ చక్రు నాయక్, ఫారెస్ట్ రేంజ్ అధికారి, ధర్మపురి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి



**కరీంనగర్, సెప్టెంబర్ 13(నినాదం న్యూస్ ):** ఈ నెల 14, 15వ తేదీలలో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో హన్మకొండలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న 38వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అండర్ 14 బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి సి.హెచ్.సంజయ్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతరావు తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సంజయ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ని పాఠశాల చైర్మన్ డా ఈ ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వియుయం.ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవాని, సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలి.

ప్రభుత్వ భూములను అబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి.

గాంధీ చౌరస్తాలో నిరసన తెలిపిన దళిత సంఘాల నాయకులు.



జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) హుజురాబాద్ నియోజకవర్గం లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల కోసం ప్రవేశపెట్టిన పైలెట్ ప్రాజెక్టు దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో వెలుగులు నింపిందని ఎమ్మార్పీఎస్, ఎం సి పి నాయకులు అన్నారు. ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించి చాలామందికి ఇచ్చినారని సుమారు 5000 కుటుంబాలకు 5 లక్షల రూపాయలు మాత్రమే వచ్చాయని మిగతా 5 లక్షల రూపాయలు రెండో విడతలో ఇస్తామని అప్పుడు తెలుపగా నిధులు మంజూరు అవుతాయని దళిత కుటుంబాలు ఎదురు చూస్తూ ఉన్నాయని వారు అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు రెండో విడత నిధులు మంజూరు చేస్తానని అప్పటి ఎమ్మెల్సీ ఇప్పటి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెప్పారని కానీ ఇప్పటివ రకు నిధులు మంజూరు చేయకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం దళితులకు అంబేద్కర్ భరోసా కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇస్తానని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని మరిచిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. నిధులు విడుదల చేయకపోతే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని వారు హెచ్చరించారు. అనం తరం వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన దళిత సంఘాల మాటలను వారు పట్టిం చుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు రేణికుంట్ల సాగర్ అన్నారు. సర్వేనెంబర్ 629లో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్నారని దీనిపై ఆర్టిఐ పెట్టినప్పటికీ సమాచారం ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన చేపడుతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రుద్రారం రామచంద్ర మాదిగ , ఎమ్మెస్పీ జాతీయ నాయకులు, ఇంజమ్ వెంకట స్వామి మాదిగ, ఎం ఎస్ పి ఉమ్మడి జిల్లా నాయకులు , రేణి కుంట్ల సాగర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయ కులు, ఆకనపల్లి సమ్మయ్య మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి, దేవునూరి రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంబాల మధునయ మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి, జూపాక వేణు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, వంతడుపుల సంపత్ మాదిగ, మేకల యాదగిరి, ఎమ్మెస్ పి ఇల్లంతకుంట మండల అధ్యక్షులు, పర్లపెల్లి తిరుపతి మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు, గుండ్ల గణపతి మాదిగ, ఎంఎస్పీ మండల నాయకులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి




**జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల యోహాన్ అయిత రాధాకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాలుగో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. మహాసభల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకుంటామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఏబుసి సంపత్ సహాయ కార్యదర్శి ఎం డి ఖాజా ఖాన్, కోశాధికారి దయ్యాల సుధాకర్ కమిటీ సభ్యులు

## అక్రమ అరెస్టులతో మమ్మల్ని భయ పెట్టలేరు.

**టిఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం హేయమైన చర్య.**

**పిఏసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్.**




జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) : హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకుల దాడిని నిరసిస్తూ ఎమ్మెల్యే పిలుపుమేరకు హైదరాబాద్ కు వెళ్తున్నారేమో అన్న అనుమానంతో టిఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం హేయమైన చర్య అని జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. శుక్రవారం ఉదయం నుండే ఇంట్లో నిద్రిస్తున్న టిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు. సమయంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని మా నాయకుడి పై దాడి జరిగితే మేము స్పందించడం తప్ప అని వారు అన్నారు. శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మమ్మల్ని పోలీస్ స్టేషన్లో బంధించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు దెయ్యాల శ్రీనివాస్ పాతకాల రమేష్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్ నేతలు మంద రాజేష్ కొలుగూరి సురేష్ గుల్లి రాజేష్ మొలుగూరి మొగిలయ్య అల్కేపల్లి రాజేష్ పాతకాల ఓదెలు ఉన్నారు.

## గౌడ వీధిలో ఘనంగా కుంకుమార్చన వేడుకలు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పుర స్కరించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలో ని గౌడ వీధిలో కుంకుమార్చన వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు అంతటి సాగర్,మంద శివకుమార్,మంద మధు కర్,బత్తిని సతీష్,మంద అశోక్,రాకేష్ లు కుంకు మ పూజా వేడుకలు తలపెట్టగా గౌడ వీధికి చెం దిన మహిళలచే వేద పండితులుసంజయ్ వి నాయక మండపంలో కుంకుమ పూజ కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గణనాధునికి ప్రతి ఇంటి నుండి నైవేద్యాలు తీ సుకొచ్చి సమర్పించారు. అనంతరంఅన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మంద మధురమ్మ,సేన్నక్క, మంద రాజేశ్వరి,ఉమా,సంధ్య,అంతటి మౌనిక, శిరీష,లావణ్య,బత్తిని సంధ్య,అంతటి దివ్య, ముత్యం రేణుక,అంతటి ఉమా,మంద వరలక్ష్మి, రవళి,రమ పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజని విజయవంతంగా నిర్వహించారు.

# పోషణ మాసమును పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 13(నినాదం న్యూస్ ),** పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసమును పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ మహిళ, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, విద్య, గిరిజన సంక్షేమ శాఖలు, గ్రామీణాభివృద్ధి శాఖ సి. డి. పి. ఓ.లు, సూపర్ వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లాలో చేపట్టిన పోషణ మాసం కార్యక్రమాన్ని పకడ్బం దీగా నిర్వహించాలని తెలిపారు. ఇందులో భాగంగా పసిపిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యత, మొదటి 1 వేయి రోజులు శిశు జీవన ప్రయాణం, అనుబంధ పోషక ఆహారం, పౌష్టికాహారం, న్యూట్రి గార్డెన్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మానసిక, శారీరక ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారంతో పాటు అవసరమైన మందులు అందించాలని, పరిశు భ్రత, అదనపు ఆహారం తినిపించడంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెనూ ప్రకారం గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు ఆహారం అందించాలని, మెనూ పట్టికను బోర్డుపై ప్రదర్శించాలని, మండల, జిల్లా అధికారులు తరచుగా అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మెనూ ప్రకారం ఆహారం అందించని అంగన్వాడీ కేంద్రాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శామ్- మామ్ కార్యక్రమంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొని వారి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, రక్తహీన త ఉన్న బాలింతలు, గర్భిణుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హిమోగ్లోబిన్ కనీసం 12 గ్రాములు పైగా ఉండేలా అవసరమైన మాత్రలు, పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. జిల్లాలో పోషణ మాసం కార్యక్ర మాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం పోషణ్ అభియాన్ సంబంధిత గూడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

# వివిధ రంగాలలో వృత్తి శిక్షణ ఇచ్చేందుకు సంస్థల నుండి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) : వివిధ రంగాలలో అర్హులైన మైనారిటీలకు వృత్తి శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన కొరకు వృత్తి శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మైనారిటీల (ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) కొరకు వివిధ రంగాలలో (ఐ.టి., ఎడ్యుకేషన్, హెల్త్, అకౌంటింగ్,కన్స్ట్రక్షన్, వెటర్నరీ-డైరీ, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, హార్టికల్చర్, టూరిజం-హాస్పిటాలిటీ, డ్రైవింగ్, ఎలక్ట్రానిక్స్, సెల్ఫ్ఎంప్లాయిమెంట్) వృత్తి శిక్షణ ఇచ్చేందుకు ఆయా సంస్థలను ట్రైనింగ్ పార్టనర్లుగా నియమించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ వృత్తి శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంస్థలు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్.ఎస్.డి.సి.) / టాస్క్ / ఈ.జి.ఎం.ఎం./ మెప్మాతో గుర్తింపు/ అనుసంధానం కలిగి ఉండాలని, స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ / డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్తో గుర్తింపు పొంది ఉండాలని తెలిపారు. అర్హత, ఆసక్తి గల సంస్థలు తమ దరఖాస్తులను హైదరాబాద్-నాంపల్లి లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో అక్టోబర్ 4వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలని, ఇతర వివరాలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని మొదటి అంతస్తులో ఎఫ్ 5 రూమ్లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో పనివేళలలో సంప్రదించాలని తెలిపారు.

# తెలంగాణ పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



ఆసిఫాబాద్ సెప్టెంబర్ 13(నినాదం న్యూస్) : జిల్లాలో ఈ నెల 17వ తేదీన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి జిల్లా అధికారులతో పాలనా దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పాలన దినోత్సవ వేడుకలను జిల్లాలో విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మినిట్ టూ మినిట్, పతాక ఆవిష్కరణ కార్యక్రమాల నిర్వహణ జిల్లా ఎస్.పి., ఆహ్వాన పత్రికల ముద్రణ, పంపిణీ ప్రక్రియ జిల్లా రెవెన్యూ అధికారి, ఆసిఫాబాద్ తహసిల్దార్, కలెక్టరేట్ పరిపాలన అధికారుల సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. అదనపు ఎస్. పి. ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాల శాఖ డిప్యూటీ ఈ. ఈ. ఆధ్వర్యంలో వేదిక, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టం, మైక్ ఏర్పాట్లు, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో వేదిక, పోడియంల అలంకరణ, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ, మీడియా నిర్వహణ, రాజస్వ మండల అధికారి, ఆసిఫాబాద్ తహసిల్దార్ల సమన్వయంతో వేడుకలకు హాజరయ్యే ప్రముఖులు, ప్రజలు కూర్చునేందుకు కుర్చీల ఏర్పాటు, ప్రోటోకాల్ నిర్వహణ, జిల్లా పౌరసరఫరాలు, గ్రామీణ అభివృద్ధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో టి, స్నాక్స్, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రతి తయారు, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్, డివిజనల్ పంచాయతీ అధికారి సంయుక్త ఆధ్వర్యంలో పారిశుధ్యం, మిషన్ భగీరథ ఈ. ఈ. ఆధ్వర్యంలో త్రాగునీటి ఏర్పాటు, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో యాంకర్ ఎంపిక, విద్యుత్ శాఖ ఎస్. ఈ. ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు, వైద్య శిబిరం, తహసిల్దార్ ఆధ్వర్యంలో ప్రముఖులకు భోజన ఏర్పాట్లు ఎలాంటి అలసత్వం లేకుండా చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలు విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గణనాథుడు ప్రజల విఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదించాలి:

## -రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్

**చేవెళ్ళ సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):**గణనాథుడు ప్రజల విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రజలకు ప్రసాదించాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ వారి సతీమణి రంగారెడ్డి జిల్లా మహి ళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పామేన జ్యోతి భీమ్ భరత్ అన్నారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం చేవెళ్ల నియో జకవర్గం మొయినాబాద్ మండలం కనకమామిడి, ఎంకేపల్లి, రెడ్డిపల్లి, గ్రామాలలో వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యా లతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే గణపతి, విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సు లతో ప్రజలంతా ఆయురారో గ్యాలతో, సుఖ సంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలిగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు తమ్మలీ మానయ్య , సీని యర్ నాయకులు , మాజీ సర్పంచ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ లు , చైర్మన్ లుగ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు....

# పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితాలు.

## తప్పు ఒప్పు లను చూసుకొని సమస్యలు ఉంటే తెలపండి.

## జమ్మికుంట ఎంపీడీవో భీమేష్...



**జమ్మికుంట సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను ప్రచురణ చేయడం జరిగిందని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 లోపు సరి చేసుకోవాలని జమ్మికుంట ఎంపీడీవో కే భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మండలం లో రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం 20 గ్రామ పంచాయితీలలో 2 వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ముసాయిదా ఓటర్ల జాబితాలను అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాలలో ప్రచురణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఓటర్ల జాబితలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే 21.09.24 వ తేదీ లోపు గ్రామ పంచాయితీ కార్యాలయంలో గాని, మండల పరిషత్ కార్యాలయం జమ్మికుంట నందు గాని దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. వచ్చిన అభ్యంతరాలను పరిష్కారం కోసం జిల్లా పంచాయితీ అధికారికి పంపించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో 16వ వార్డు ప్రజలకు రక్త పరీక్షలు...




**జమ్మికుంట సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డ్ వడ్డెర కాలనిలో కరీంనగర్ జిల్లా యూత్ ప్రేసిడెంట్ పల్లపు పృద్విరాజ్ , సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు. వాతావరణ%శీ%లో ఏర్పడిన మార్పుల దృశ్య ప్రజలు రోగాల భారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా తెలంగాణ భవన, కార్మిక సంక్షేమ మండలి సి ఎస్ సి హెల్త్ కేర్ ద్వారా వార్డ్ ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లపు రాజశేఖర్, పల్లపు మహేష్, రాపోలు రాకేష్, పల్లపు తేజ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరంతో సర్పంచ్ మృతి



**జగిత్యాల, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్):** జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మాజీ సర్పంచ్ అంకం మమత (35) గత వారం రోజులుగా విష జ్వరంతో బాధపడుతుంది. ఆరోగ్యం క్షీణించడంతో కరీంనగర్ తీసుకెళ్లగా మార్గమధ్యలో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. 2019 నుండి 2024 వరకు సర్పంచ్ గా గ్రామానికి సేవలందించి ఆకస్మిక మరణం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మమత మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# పాఠశాల పిల్లలకు ప్లేట్లు,గ్లాసులు పంపిణి



**మంథని టౌన్ సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)**మంథని పట్టణంలోని రావుల చెరువు కట్ట వీధిలో గల మండల ప్రజా పరిషత్ ప్రైమరీ పాఠశాల లోని విద్యార్థిని, విద్యార్థులకు దివంగత లోకే రామ్మోహన్ రావు ( రాము ) జ్ఞాపకార్థం ఆయన సోదరులు లోకె మనోహర్, శరత్ లు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. .ప్రతి సంవత్సరం పేద విద్యార్థుల సహాయార్థం పాఠశాల, కళాశాలల్లో మనోహర్, శరత్ లు చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఎ శారద, దహగం పురుషోత్తం, మంథని రాహుల్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

**బెల్లంపల్లి సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్)** నేడు బెల్లంపల్లి పట్టణంలోని పలు ఏరియాలలో ఉదయం11గంటల నుండి మధ్యాహ్నం1గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు బెల్లంపల్లి ఎఈ బొంకూరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కెవి బెల్లంపల్లి సబ్ స్టేషన్ లో క్రొత్తగా 5.0 ఎంవిఎ పిటిఆర్ అమర్చడానికై బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియా రోడ్ నెంబరు 2,3,4,కన్నాల బస్తి,పోస్టాఫీసు బస్తి,గ్రౌండ్ బస్తి,పెద్దనపల్లి,కాల్ టెక్స్,గాంధీనగర్,గంగరాంనగర్,టేకులబస్తి ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని,విద్యుత్ వినియోగదారులు అందరు సహకరించాలని ఎఈ కోరారు.

## ఎస్‌పిఎం క్రీడా మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు యోచన విరమించుకోవాలి



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 13( నినాదం న్యూస్)** కొమరం భీం జిల్లా పారిశ్రామిక ప్రాంతమైన కాగజ్ నగర్ సిర్పూర్ కాగితం మిల్లు క్రీడా మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసే యోచన విరమించుకోవాలని క్రీడాకారులు, పట్టణవాసులు ,వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు .ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడంతో క్రీడాకారులకు తీవ్రంగా ఆటంకమేర్పడుతుంది .ఉదయం ,సాయంత్రం వేళలో వాకర్స్ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది .సత్వరమే పేపర్ మిల్లు యాజమాన్యం ఎగ్జిబిషన్ అనుమతిని తిరస్కరించాలని కోరుతున్నారు. త్వరలో బతుకమ్మ వేడుకలు సైతం ఈ క్రీడా మైదానంలోనే నిర్వహించడం జరుగుతుంది .ప్రస్తుతం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం వల్ల బతుకమ్మ వేడుకలు సైతం మహిళలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సత్వరమే యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని, క్రీడాకారులు పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి



జమ్మికుంట, సెప్టెంబర్ 13 (నినాదం న్యూస్) జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ సూపర్డెంట్ శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ఆహారం తీసుకుని పడుకున్న తర్వాత నిద్రలోనే గుండెపోటు రావడంతో మృతి చెందాడని ఆయన తెలిపారు. కుటుంబ సభ్య లు హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొని రాగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. సమ్మిరెడ్డి మృతితో పట్టణంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. స్థానిక సమస్యలపై ఎప్పుడు పోరాటం చేసే సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చనిపోవడం బాధాకరమని పలువురు కాంగ్రెస్ నేతలు పట్టణ ప్రజలు అన్నారు.

**సమ్మిరెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపిన వొడితల ప్రణవ్.**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి బాధాకరమని ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మిరెడ్డి మృతి పార్టీకి



తీరని లోటు అని కాంగ్రెస్ నేతలు టీపీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి జమ్మికుంట మాజీ సర్పంచ్ సీనియర్ నేత పొన్నగంటి మల్లయ్య జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ కోటి ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలిపారు.

**నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి.**

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి ఆకస్మిక మృతి బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.

# గణనాథుడు ప్రజల విఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదించాలి

## చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్

**చేవెళ్ళ సెప్టెంబర్ 13(నినాదం న్యూస్):** గణనాథుడు ప్రజల విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రజలకు ప్రసాదించాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ వారి సతీమణి రంగారెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పామేన జ్యోతి భీమ్ భరత్ అన్నారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం కనకమామిడి, ఎంకేపల్లి, రెడ్డిపల్లి, గ్రామాలలో వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే గణపతి, విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలిగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు తమ్మలీ మానయ్య , సీనియర్ నాయకులు , మాజీ



సర్పంచ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ లు , చైర్మన్ లు గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# మట్టి పాత్రల్లో వండితే...?

**ఈ మధ్య మట్టి పాత్రల్లో చేసే వంటకాలు అందుబాటులో ఉంటున్నాయి. అలాగే, ఇంట్లోనూ వంటలు చేసుకునేందుకు మట్టి పాత్రలు లభిస్తున్నాయి. వీటిల్లో వండిన ఆహారం తినడం వలన ఏవైనా ఉపయోగాలున్నాయా?**

మట్టి పాత్రల్లో వంట చేసేప్పుడు తక్కువ ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం వలన ఆహారంలోని పోషకాలు కొంత తక్కువ నశిస్తాయి. పాత్రల తయారీకి వాడిన మట్టి వలన ఈ వంటకాలకు ఒక ప్రత్యేకమైన రుచి, సువాసన వస్తుంది. ఆ మట్టిలో ఉండే కొన్ని లవణాలు, ఖనిజాలు కూడా ఆహారంలోకి చేరే అవకాశం ఉంది. కానీ కొన్ని రకాల పాలిషింగ్, కోటింగ్ వేసిన మట్టి పాత్రల్లో వంట చేయడం వల్ల ఆ పాత్రల్లోని మెర్క్యూరీ, లెడ్ వంటి ప్రమాదకరమైన పదార్థాలు ఆహారంలో చేరే అవకాశం ఉంది. మట్టి పాత్రల్లో ఆహారం వండేముందు వాటిని జాగ్రత్తగా శుభ్రపరచడం కూడా ముఖ్యం. సరైన మట్టి పాత్రల్లో వండిన తాజా ఆహారం తినడం వల్ల ఏరకమైన ఇబ్బందులు రావు.

అంజీర మార్కెట్‌లో మనకు రెండు రకాలుగా దొరుకుతోంది. తాజా పండుగా లేదా డ్రైఫ్రూట్‌గా. తాజా అంజీర పండులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. తాజా లేదా ఎండిన అంజీరలో పీచు, పిండి పదార్థాలు, శరీరానికి అవసరమైన కొన్ని కొవ్వు పదార్థాలు ఉంటాయి. పళ్ళన్నిటిలోకంటే కూడా అంజీరలో ఎముకల ఆరోగ్యానికి అవసరమైన కాల్షియం ఎక్కువగా ఉంటుంది. అంజీర లోని ఫ్లావనాయిడ్స్, పాలీఫీనాల్స్ శరీరంలోని టాక్సిన్లను తొలగించి వయోసంబంధిత వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయి. ఎండు అంజీర్‌లో కాల్షియమ్‌తో పాటు కాపర్, మెగ్నీషియం, మాంగనీస్, పొటాషియం, విటమిన్ కే లాంటి మరిన్ని ఖనిజ లవణాలు ఉండడం వల్ల ఇవి పిల్లలకు కూడా ఎంతో ఆరోగ్యకరమైనవి. తాజా కానీ ఎండిన అంజీర పండును ఉదయమే తీసుకుంటే మలబద్దకం దూరమవుతుంది. రోజూ ఏదో ఓ సమయంలో అంజీర తీసుకుంటే



జీర్ణకోశ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు, మూత్రపిండాలు, రక్తనాళాల వ్యాధులు దరిచేరవు. గుండె ఆరోగ్యానికి కూడా అంజీర ఎంతో మంచిది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా అంజీరను రోజు తీసుకున్నట్లయితే క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా తగ్గుతాయి. మధుమేహ వ్యాధి ఉన్నవారు, రక్తంలో కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్లు అధికంగా ఉన్నవారు కూడా అంజీర తీసుకోవడం ద్వారా ఈ సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. ఇన్ని రకాల ఉపయోగాలున్న అంజీరను అన్ని వయసుల వారు నిశ్చింతగా తీసుకోవచ్చు.

పరీక్షలకు సిద్ధమయ్యేప్పుడు పిల్లలు సాధారణంగా చదువుల్లో పడి ఆహారాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. దీనివల్ల ఎదుగుదల సరిగా లేకపోవడమే కాక, వారు తీసుకునే ఆహారాన్ని బట్టి బరువు పెరగడం లేదా తగ్గడం, నీరసం, విటమిన్ల లోపం లాంటి పలు రకాల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది. రోజూ గుడ్లు, పాలు, పెరుగు, అన్ని రకాల పప్పులు (కంది, పెసర, సెనగ మొదలైనవి) ఇచ్చినట్లయితే వారి ప్రొటీన్ అవసరాలకు సరిపోతుంది. మాంసాహారం తినేవారైతే చికెన్, చేప, మటన్ మొదలైనవి నూనె తక్కువ వేసి వండి పెట్టవచ్చు. పై ఆహారంలోని ప్రొటీన్లతో పాటు కాల్షియం, ఇనుము అవసరం. విటమిన్లు ఖనిజాల కోసం తాజా పండ్లు, అన్ని రకాల కాయగూరలు, ఆకుకూరలు ఆహారంలో తప్పనిసరిగా భాగం చేసుకోవాలి. కేవలం అన్నం, రొట్టెలు మాత్రమే ఎక్కువగా పెట్టడం కాకుండా వాటితో పాటు కూర, పప్పు అధికంగా తినడానికి ప్రోత్సహించాలి. చాక్ లెట్లు, బిస్కెట్లు, చిప్స్, శీతలపానీయాలు మొదలైనవి పెద్దలకు చేసినట్టే పిల్లల ఆరోగ్యానికీ హాని చేస్తాయి. కాబట్టి వీటి బదులుగా పండ్లు, మొలకెత్తిన గింజలు, బఠాణీలు, సెనగలు, మరమరాలు, మొక్కజొన్న పేలాలు, ఇంట్లో తయారు చేసిన రొట్టెలు, శాండ్విచ్‌లు మొదలైన వాటిని అల్పాహారంగా ఇస్తే మంచిది. బాదం, అక్రోట్ లాంటి గింజల్లో ఉండే ఆవశ్యక ఫ్యాటీ యాసిడ్లు మెదడు చురుగ్గా ఉండడానికి ఉపయోగపడతాయి. సరైన ఆహారంతో పాటు సరైన శారీరక శ్రమ లేదావ్యాయామం కూడా మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. రాత్రి కనీసం ఏడెనిమిది గంటలు నిద్రపోయేలా చూడాలి.